# నెవర్ లవ్ ఎ స్పై

MVS PUBLICATIONS



మధుబాబు

# నెవర్ లవ్ ఎ స్పై

(షాడో స్పై థ్రిల్లర్)

రచన

మధుబాబు

© Author

© Madhu Baabu

*This digital book is published by -*

[కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.]

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# నెవర్ లవ్ ఎ స్పై

"గుడ్ మార్నింగ్ బాస్!" అటెంక్షన్‌లో నిలబడి స్మార్టుగా శాల్యూట్ చేశాడు షాడో.

సిగార్‌ని పంటికింద నొక్కిపట్టి, తల ఎత్తి చూశారు కులకర్ణి. "నమస్కారం సార్..." అంటూ షాడో వెనుక నుంచి యివతలికి వచ్చింది బిందు. తెల్లటి చీరె, నలుపు రంగు బ్లౌజు ధరించి వుంది. వదులుగా జడవేసుకోవటం వల్ల వెంట్రుకలు చెదిరి ముఖం మీదికి వాలుతున్నాయి. నుదుట అర్ధరూపాయంత కుంకుమబొట్టు, కళ్ళకు కాటుక పెట్టుకుంది చేతులనిండా ఎర్రటి మట్టి గాజులు, పాదాలకు చిరుగంటలు తాపడం చేసిన వెండిపట్టీలు... నూటికి నూటయాభై పాళ్ళు తెలుగు వనితలా అగుపిస్తున్నది

బిందును చూడగానే కులకర్ణిగారి ముఖం మీద మందహాస రేఖలు వుద్భవించాయి.

"రామ్మా బిందు... కూర్చో... పొద్దున్నే యీ గొరిల్లాను వెంట పెట్టుకొని బయలుదేరావేమిటి?" అంటూ ఆహ్వానించారు.

చిరునవ్వు నవ్వింది బిందు. సీరియస్‌గా ముఖం పెట్టాడు షాడో.

"సాయంత్రం మీకు పనులేమీ లేవు కదా?" కుషన్ ఛైర్‌లో కూర్చుంటూ అడిగింది బిందు.

"ఏమిటి కథ?"

"కథ ఏమీ లేదు... సాయంత్రం ఆరున్నర గంటలకు మీరు మాతో రావాలి."

"ఎక్కడికి?"

"ఆగ్రాలో వున్న వేణుగోపాలస్వామి ఆలయానికి."

"ఎందుకు?"

"పెళ్లి జరిపించటానికి."

"ఎవరి పెళ్ళి?"

"మా పెళ్ళి"

టేబుల్ మీద ఫైళ్ళను చూస్తూ యదాలాపంగా ప్రశ్నలు వేస్తున్న కులకర్ణి - వులిక్కిపడి తల ఎత్తారు..

"వాట్! మీ పెళ్ళా? ఎప్పుడు? ఎక్కడ?" అన్నారు ఆశ్చర్యంగా.

కిలకిలా నవ్వుతూ పాడో వంక చూసింది బిందు.

"అది అంతే బిందూ... వయస్సు అయిపోయింది. పెద్దతనం గదా... మతిమరుపు సహజం..." సానుభూతిగా అన్నాడు షాడో.

"బ్లడీ రాస్కెల్... నాకు వయసైపోయిందా... నాకు మతిమరుపుతనం వచ్చిందా!" కోపంగా హుంకరించారు కులకర్ణి.

గది బయట నిలబడివున్న ఆయన సెక్రటరీ సులోచన ఖంగారుగా లోపలికి తొంగి చూసింది.

ఆమె ముఖంలో ప్రతిబింబిస్తున్న అయోమయ భావాలను గమనించగానే కులకర్ణిగారి ఫోజు మాయం అయిపోయింది.

"ఇట్సాల్ రైట్ సులోచనా... నీ పని నువ్వు చూసుకో... అన్నట్లు, సాయంత్రం మూడు గంటలకల్లా నేరుగా వేణుగోపాలస్వామి ఆలయానికి వెళ్ళాలి మనం. అందరినీ సిద్ధంగా వుండమని చెప్పు" నవ్వుతూ అన్నారు.

"వస్తాం సార్. ఇంకా నా స్నేహితురాళ్ళను ఇన్వైట్ చేయలేదు. అప్పుడే పదకొండు గంటలు అయిపోయింది" అంటూ కుర్చీలో నుంచి లేచింది బిందు.

కులకర్ణిగారి వంక చూసి, ఆమెను బయటికి వెళ్లమని సైగచేశాడు షాడో.

"రాజు, మన బిగ్ బాస్‌లకు నువ్వు చెప్తావా, నన్ను చెప్పమంటావా?" ఏకాంతంలో అడిగారు కులకర్ణి.

రెండు క్షణాలు ఆలోచించాడు షాడో. ఆలోచన ఒక దారికి లేదు. "సార్... నా స్నేహితులు, నా శ్రేయోభిలాషులు ఎంతమందో వస్తున్నారు వారిలో అనేకమంది పబ్లిక్‌గా బయట తిరగటానికి అవకాశం లేనటువంటి వ్యక్తులు. మరి మన బాస్‌లు వస్తే..." అంటూ ఆగిపోయాడు.

"బ్లడీ ఫూల్... నీ సంగతీ, నీ స్నేహితుల సంగతీ తెలుసుకోకుండానే నిన్ను సి.ఐ.బి.లో చేర్చుకున్నామని అనుకుంటున్నావా? అన్ని ఏర్పాట్లు నిన్ననే పూర్తి అయిపోయాయి. పిచ్చి పిచ్చి ఆలోచనలతో మెదడు పాడుచేసుకోకుండా ఫోన్ చేసి చెప్పు..." ఆప్యాయంగా మందలించారు కులకర్ణి. మారు మాట్లాడకుండా టేబుల్ మీదవున్న రెడ్ కలర్ ఫోన్ అందుకున్నాడు షాడో.

* * *

సాయంత్రం ఆరు గంటల సమయం- ఆగ్రా యమునా నది ఒడ్డున వున్న వేణుగోపాలస్వామి ఆలయం... విపరీతమైన సందడిగా వున్నది.

మఫ్టీలో వున్న సి.ఐ.బి. స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది-ఆలయం చుట్టుపట్ల రెండు ఫర్లాంగుల దూరం వరకూ కాపలా నిలబడి వున్నారు. తెల్లటి దుస్తులు ధరించిన సెక్యూరిటీ కాప్టన్ వాసు మోటార్ బైక్ మీద తిరుగుతూ సెక్యూరిటీ ఏర్పాట్లను జాగ్రత్తగా గమనిస్తున్నాడు

ఆలయం ముందు ముఖేష్ నిలబడివున్నాడు. అతనితో కలిసి సి.ఐ.బి. రిసెప్షనిస్టు బెట్టీ కార్లలో వస్తున్న అతిధులను పన్నీటి జల్లులతోఆహ్వానిస్తోంది

దేవాలయపు గాలిగోపురం వెనుక కట్టబడి వున్న వేదికమీది షెహనాయ్ వాయిద్య ఘోష అందరి గుండెల్లోనూ అదోరకమైన అనుభూతులను రేకెత్తిస్తోంది

దేవాలయ ప్రాంగణం మామిడి ఆకులతో, రంగు రంగుల పతాకాలతో కనులవిందుగా అలంకరించబడి వుంది.

సి.ఐ.బి. జూనియర్ ఏజంట్ శ్రీకర్, సెక్రటరీ సులోచన హడావుడిగా అటూ యిటూ పరుగులు తీస్తూ అందర్నీ ఖంగారు పెట్టేస్తున్నారు

పెళ్లి పెద్ద కులకర్ణి తెల్లటి ధోవతి, లాల్చీ ధరించి జారిపోతున్న జరీ వుత్తరీయాన్ని సర్దుకుంటూ కల్యాణ వేదిక మీద ఏర్పాట్లను గమనిస్తున్నారు

కల్యాణ వేదికకు ఒక చివరగా స్నేహితురాళ్ళ మధ్యలో కూర్చుని- వారి పరిహాసాలను, వేళాకోళాలను తట్టుకోలేక యిబ్బంది పడిపోతున్నది బిందు. గర్భగుడిలోని వేణుగోపాలస్వామికి అభిషేకం చేయించే ప్రయత్నాలలో తలమున్కలౌతున్నారు- ఆమె తల్లిదండ్రులు.

పెళ్ళికుమారుడు షాడో మాత్రం- ఆ తతంగాన్ని, ఆ హడావుడినీ గమనించనట్లే- సాలోచనగా గుడిద్వారంవైపు చూస్తున్నాడు

ఒకరొకరుగా సి.ఐ.బి.కి చెందిన వారందరూ హాజరైనారు. సెక్రటేరియట్ లో సి.ఐ.బి.కి చెందిన వ్యవహారాలను గమనించే అధికారులు అందరూ విచ్చేశారు

అతి ముఖ్యులైన పార్లమెంటు సభ్యులు, పోలీస్ ఆఫీసర్లు మొదలైన వారందరూ వచ్చి పావుగంట అయింది.

పురోహితులు కల్యాణ వేదికను సిద్ధంచేయటం అయిపోయింది."రాజు! కమాన్ మై బాయ్!" అంటూ పిలిచారు కులకర్ణి.

గర్భగుడిలోని, స్వామికి అర్చన చేయించి-కన్యాదానం చేయటానికి రెడీ అయినారు బిందు తల్లిదండ్రులు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=618**